ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
గురువారం 21 ఆగస్టు 2025
పేజీలు : 10

## దేశానికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం



# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి



శాంతియుత వాతావరణంలో పండగలను నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి హాజరయ్యారు. కలెక్టర్, ఎస్పీతో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గా గ్వర్, శ్రీను, ఆర్డీఓ రామచందర్ నాయక్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఎంతో వైభవోపేతంగా జరుగుతాయని, ప్రతి ఏటా మాదిరిగా ఈ సారి కూడా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆమె తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండగలు ఒకేసారి వచ్చాయని, ఆ రెండు ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. గణేష్ నిమజ్జన వేడుకల ఏర్పాట్లకి సంబంధించి నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు, మక్తల్, కోస్గి, ఊట్కూర్ లలో ఆర్డిఓ, డి.ఎస్.పి, ఆర్ అండ్ బి, వైద్య శాఖ, లైన్ డిపార్ట్ మెంట్ జిల్లా అధికారులు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేసి ప్రధాన సమస్యల పరిష్కారానికి నివేదిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు.

## తెగిపోని చెక్ డ్యామ్ గురించి ఇన్ని అబద్ధాలా?



కేటీఆర్ గారూ.... సోయి ఉండి మాట్లాడుతున్నారా...

వాస్తవ పరిస్థితిని గమనించి మాట్లాడండి.....

డ్యామును చూడడానికి ఈరోజు అడ్డాకులకు వస్తారా....

కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి

అడ్డాకుల మండలంలోని గుడిబండ, రాచాల మధ్యలో కందూరు పెద్దవాగులో నిర్మించిన చెక్ డ్యాము ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా తెగిపోయిందని, బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ఇచ్చారని, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి విమర్శించారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

డెంగ్యూ,వైరల్ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

రోగులకు మేరుగైన వైద్యసేవలు అందించాలని

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



# తెగిపోని చెక్ డ్యామ్ గురించి ఇన్ని అబద్ధాలా?

కేటీఆర్ గారూ.... సోయి ఉండి మాట్లాడుతున్నారా...
వాస్తవ పరిస్థితిని గమనించి మాట్లాడండి.....
డ్యామును చూడడానికి ఈరోజు అడ్డాకులకు వస్తారా....
కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి



**అడ్డాకుల. ఆగస్టు 15 ( ప్రజా జ్యోతి )** అడ్డాకుల మండలంలోని గుడిబండ, రాచాల మధ్యలో కందూరు పెద్దవాగులో నిర్మించిన చెక్ డ్యాము ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా తెగిపోయిందని, బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ఇచ్చారని, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి విమర్శించారు. బుధవారం డ్యాం పక్కన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిబండ, రాచాల మధ్యలో నిర్మించిన చెక్ డ్యామ్ కు ఎలాంటి నష్టం జరగలేదని, స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో ఇరిగేషన్ అధికారులు చెక్ డాంపై నివేదిక సమర్పించినా టిఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా అని ఎద్దేవా చేశారు. గత టిఆర్ఎస్ హయాంలో దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలం ముత్యాలం పల్లి గ్రామ శివారులో నిర్మించిన ప్రొడక్షన్ వాల్ తోపాటు చెక్ డ్యామ్ కూడా సగానికిపైగా నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిందని, అప్పుడు లేని బిల్డప్ ఇప్పుడు ఎందుకని విమర్శించారు. ప్రస్తుతం నిర్మించిన చెక్ డ్యాము చెక్కుచెదరలేదని, నీటి ఉధృతి కి ,పికప్ వెర్ కి సంబంధించిన ప్రొటక్షన్ వాల్ నీటి ఒత్తిడి వల్ల కోతకు గురై ప్రొటక్షన్ వాల్ కు ఆనుకొని ఉన్న పాటు కాలువలోకి వెళ్లాల్సిన నీరు పక్కన ఉన్న పంట పొలాల్లోకి వెళ్లడం జరిగిందని, నీటి ప్రవాహం దారి మల్లడంతో, నీటి ప్రవాహానికి గతంలో నిర్మించిన ప్రొటెక్షన్ వాల్ నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిందని తెలిపారు. ?అమాయక రైతులను మబ్బపెట్టి మాయమాటలు చెప్పి ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడిస్తున్నారని, ఇప్పటికైనా కల్వకుంట్ల తారక రామారావు గారు స్పందించి మీ నాయకులు చెప్పిన మాటలను నమ్మకుండా, అడ్డాకుల మండలానికి వచ్చి వాస్తవ పరిస్థితిని గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, స్థానిక తహసిల్దార్, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# బాల బాలికలు ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలి

లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య



**నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 20 ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీంపై లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ నాగర్ కర్నూల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో ఆలేరు గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య బాలల హక్కుల గురించి వివరిస్తూ బాలబాలికలందరూ తప్పనిసరిగా పాఠశాలకు వచ్చి చదువుకోవాలని బాల బాలికలు ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని ఫోన్లో వచ్చిన మెసేజ్లను,వీడియోలను ఇతరులకు ఫార్వర్డ్ చేయడం వాటికి తిరిగి రిప్లై ఇవ్వడం చేయరాదని,మాదకద్రవ్యాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత స్థితిని పొందాలని ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు ఫోక్సో చట్టం అడ్డుకట్ట వేస్తుందని, అమ్మాయిలు తమకు విధమైన సమస్యలు ఉంటే షీ- టీంకు గాని చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు గాని సమాచారం ఇవ్వాలని,ఉచిత న్యాయ సహాయం కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేసి లబ్ధి పొందాలి అని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు బచ్చన్న పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దోరేపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు దగ్ధం

ప్రభుత్వ ఆదుకోవాలని
బాధితురాలు ఆవేదన



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు20:నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం దోరేపల్లి గ్రామానికి చెందిన సకలి నర్సమ్మ ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధం అయింది.ఈ ఘటన మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అన్నారు.సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితురాలు నర్సమ్మ తెలిపారు.తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.

## స్వాతంత్ర సంగ్రామాన్ని నడిపిన గొప్ప మహానుభావుడు మాత్మ గాంధీ..

ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర ఆగస్టు 20 ప్రజా జ్యోతి** అహింస ఆయుధంగా స్వాతంత్ర సంగ్రామాన్ని నడిపిన గొప్ప మహానుభావుడు జాతిపిత మహాత్మా గాంధీ అని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ కాశ్య విగ్రహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. అహింసే ఆయుధంగా స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపిన గొప్ప మహానుభావుడు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ముచ్చింతల గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ ఎన్నో ఉద్యమాలు చేశారని అలాంటి మహానుభావుడిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. జాతిపిత చూపిన బాటలోనే ప్రతి ఒక్కరు కూడా ముందుకు నడవాలని ఆయన సూచించారు. తదనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు మండల పార్టీ అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలికి డాక్టరేట్



**?అడ్డాకుల. ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి )** మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కావేరమ్మపేటలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గా విధులు నిర్వహిస్తున్న వ్యాయామ విద్య ఉపాధ్యాయురాలు శ్రీమతి శారదాబాయికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి వ్యాయామ విద్యలో డాలెక్టరేట్ అందజేశారు. ( ఎఫెక్ట్ ఆఫ్ స్విస్ బాల్ అండ్ ఏరోబిక్ ట్రైనింగ్ అమ్మాంగ్ స్కూల్ గర్ల్ ) అనే అంశంపై పాలమూరు యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మీకాంత్ రాథోడ్ గైడ్ ఆధ్వర్యంలో పరిశోధన చేసి డాక్టరేట్ పొందింది. ఇట్టి డాక్టరేట్ పట్టాను తేదీ 19 ఆగస్టు 2025 రోజున ? ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ తీసుకోవడం జరిగింది. ఇట్టి డాక్టరేట్ సాధించడం పట్ల జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘ నాయకులు, జడ్చర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సరదాబాయిని అభినందించారు.

# దేశానికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,
పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** దేశానికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ లు అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీ యమని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకుంటూ ఆయన మన మధ్యలో లేకపోయినా వారు చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కొనసాగిస్తుందన్నారు. 40 సంవత్సరాల వయసులో భారత దేశ అతి చిన్న వయసులోనే ప్రధానమంత్రి అయ్యాడనీ 1991లో ఎన్నికల ప్రచారంలో ఉండగా రాజీవ్ హత్యకు గురయ్యారు. ఆయన మరణానంతరం రాజీవ్ గాంధీకి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రధానం చేసిందన్నారు. రాజీవ్ గాంధీజీ నాయకత్వం వహించిన రోజుల్లోనే భారతదేశం సాంకేతిక విప్లవం దిశగా అడుగులు వేసిందని, నేటి యువత ఆధారపడుతున్న ఐటీ రంగానికి బలమైన పునాదులు ఆయన వేసినవేనని అన్నారు. "21వ శతాబ్దం భారతదేశ శతాబ్దం అవుతుందని" ఆయన దూరదృష్టి, నేటి అభివృద్ధి చెందుతున్న



డిజిటల్ భారత్ రూపకల్పనలో ప్రతిధ్వనిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆయన ప్రారంభించిన పంచాయతీ రాజ్ వ్యవస్థ దేశ ప్రజాస్వామ్యాన్ని పునాది స్థాయికి తీసుకెళ్లిందని, ప్రతి పౌరుడికి నిర్ణయాధికారం చేరేలా చేసిన ఆయన సంస్కరణలు భారత రాజకీయాల్లో ఒక విప్లవం, యువతపై నమ్మకముంచి వారికి రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం ద్వారా ఆయన ఒక కొత్త దిశ చూపారని తెలిపారు. మహిళా సాధికారతకు ఆయన అమలు చేసిన విధానాలు నేటికీ మనకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని, రాజీవ్ గాంధీజీ కలలుగన్న అభివృద్ధి భారత్, సమానత్వ సమాజం, యువతతో నడిచే ప్రగతి పథం కోసం మేము కాంగ్రెస్ నాయకులు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామన్నారు. ఆయన చూపిన మార్గమే మాకు ప్రేరణ, ఆయన ఆలోచనలు మాకు శక్తి, ఇలాంటి మహానేతను స్మరించుకోవడం ప్రతి భారతీయుని గౌరవకరమైన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ కో ఆప్షన్ నెంబర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ అన్ని వార్డుల అధ్యక్షులు సేవాదళ్ ఐ ఎన్ టి యు సి వర్క్స్ బోర్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





-ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
-డెంగ్యూ,వైరల్ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి
-రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్: ఆగస్ట్ 20 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా బాధవత్ సంతోష్ బుధవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఐసీయూలో రోగులకు అందించే చికిత్సను, ఆసుపత్రిలోని విభాగాలను పరిశీలించి వైద్యులతో మాట్లాడి ఆసుపత్రిలో సమస్యలుంటే తన దృష్టికి తేవాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని సిబ్బంది వివరాలు, వైద్యుల వైద్యసేవల వివరాలను అడిగి తెలుసుకుని రోగుల అవసరాలు, చికిత్స విధానం, మందుల నిలువలు వంటి అంశాలపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల కారణంగా ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన ఔషధాలు,పరీక్ష సదుపాయాలు, శుభ్రమైన వసతులు సిద్ధంగా ఉంచాలన్నారు. రోజు ఓపీకి వస్తున్న వైద్య రోగులకు అందుబాటు లో ఉండి సేవలందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని కలెక్టర్ హెచ్చరించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీజనల్ జ్వరాలను సమయానికి గుర్తించి సరైన చికిత్స అందించాలని ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగిని శ్రద్ధగా పరిశీలించి అవసరమైన మందులు, పరీక్షలు తక్షణమే అందించాలని, టైఫాయిడ్, చికెన్‌గున్యా, మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు, జ్వరం, పైలేరి యా, వీరోచనాలు, తదితర అంటువ్యాధులకు చికిత్స అందించేందుకు శ్రద్ధ వహించాలన్నారు. రోగుల వ్యక్తిగత, పరిశుభ్రతతో పాటు ఆసుపత్రి పరిసరాల అపరిశు నీరు, ఆహారం,అపరిశుభ్రత, దోమలు, ఈగలు కీటకాలు, పందులు, తదితర జంతువుల ద్వారా సీజనల్ వ్యాధులపై రోగులకు అవగాహన కల్పించి, రోగుల పరిశుభ్రతతో పాటు పరిసరాల అపరిశుభ్రత అంటువ్యాధులను కట్టడి చేయాలని, ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి ఆర్.యం. వో డాక్టర్ అజీమ్, డాక్టర్ రోహిత్, డాక్టర్ ప్రమోద్, వైద్యులు ఉన్నారు.


## శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చింది రాజీవ్ గాంధీ

డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 20:** దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికి శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని డీసీసీ అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి బుధవారం నాడు అన్నారు. జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే ఇతర నాయకులు కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ తన హయాంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపినట్లు తెలిపారు. యువత రాజకీయాల్లో రావాలనే ఉద్దేశంతో 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్. జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సింహారెడ్డి. టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్. డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్. మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్.జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత. సిరాజ్ ఖాద్రీ. జహీర్. అఖ్తర్.సాయిబాబా.అజ్మత్అలీ. రాములుయాదవ్. గంజి ఆంజనేయులు. పీర్ సాధిక్.ఆవేజ్.జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పట్నం




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఆగస్టు20:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వెంకటయ్య గృహప్రవేశానికి హాజరైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి.రాష్ట్రంలో అధిక వర్షాలు పడడం వల్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మండల పరిధిలోని వివిధ శాఖ అధికారులు ప్రజల కోసం ప్రతినిత్యం అహర్నిశలు అందుబాటులో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మాజీ పిఏసిఎస్ చైర్మన్ జగదీశ్వర్,మాజీ కోస్గి మార్కెట్ కమిటీ చెర్మాన్ వీరారెడ్డి,మద్దూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్, పార్టీ సీనియర్ నాయకులు రాములు, గోపాల్ వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు20:శాంతియుత వాతావరణంలో పండగలను నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శాంతి సమావేశానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి హాజరయ్యారు. కలెక్టర్, ఎస్పీతో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గా గ్వర్, శ్రీను, ఆర్డీఓ రామచందర్ నాయక్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఎంతో వైభవోపేతంగా జరుగుతాయని, ప్రతి ఏటా మాదిరిగా ఈ సారి కూడా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆమె తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ పండగలు ఒకేసారి వచ్చాయని, ఆ రెండు ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. గణేష్ నిమజ్జన వేడుకల ఏర్పాట్లకి సంబంధించి నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు, మక్తల్, కోస్గి, ఊట్కూర్ లలో ఆర్డిఓ, డి.ఎస్.పి, ఆర్ అండ్ బి, వైద్య శాఖ, లైన్ డిపార్ట్ మెంట్ జిల్లా అధికారులు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేసి ప్రధాన సమస్యల పరిష్కారానికి నివేదిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన పట్టణాలతో పాటు మండల కేంద్రాలలో తహాసిల్దార్,ఎంపీడీవో, ఎస్ హెచ్ఓ లు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేయాలన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన శాంతి సమావేశం మాదిరిగానే మండల స్థాయిలో నిర్వహించి పండుగలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని చెప్పారు. ప్రధానంగా విద్యుత్ శాఖ కు సంబంధించిన సమస్యలే అధికంగా ఉన్నాయని వాటిని వీలైనంత తొందరగా పరిష్కరించాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. పట్టణ ప్రాంతాలతో పాటు, మండల కేంద్రాలు, గ్రామాలలో రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చడంతో పాటు రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు, ముళ్ళ పొదలను తొలగింప చేయాలని మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ కు ఆమె సూచించారు. అలాగే నిమజ్జన వేడుకలకు తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ చర్యలు చేపట్టాలన్నారు. నారాయణపేట, మక్తల్, కోస్గి పట్టణాలలో నిమజ్జన ఉత్సవాల సమయంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పట్టణ ప్రాంతాలలో జరిగే నిమజ్జన వేడుకలకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో వచ్చా అవకాశం ఉందని, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఏటా మాదిరిగానే ఈ సారి కూడా రెండు పండగలను స్నేహభావంతో, సంప్రదాయంగా నిర్వహించి నారాయణపేట పేరును నిలపాలని ఆమె కోరారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మతపరమైన పండుగలు ఊరేగింపుల సమయంలో డిజె సౌండ్ సిస్టమ్స్/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, పెద్ద శబ్ద కాలుష్యం వచ్చే సిస్టంలను జిల్లాలో నిషేధించడమైనదని, అందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.రాబోయే గణేష్ ఉత్సవాలు, ఇతర మతపరమైన పండుగలకు డీజేలకు అనుమతి లేదని ముందస్తుగా డీజేలను ఎవరు బుక్ చేసుకోరాదని, ఒక వేళ డీజే లను ఎవరైనా పెడితే వాటిని సీజ్ చేసి నిర్వాహకులపై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద, ప్రధాన వీధుల్లో ఫ్లాగ్స్, రిబ్బన్స్ ఏర్పాటు చేసుకునేటప్పుడు ఇతరులకు ఇబ్బంది లేకుండా చేసుకొని పండగ ముగిసిన తర్వాత స్థానిక ఎస్.ఐ. మున్సిపల్ సిబ్బంది, మంటపాల నిర్వాహకుల సమక్షంలో వాటిని తీసివేయాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న లోకల్ పోలీసులను సంప్రదించి జెండాలను కట్టుకోని, తియ్యాలని, ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని ఎస్పీ తెలిపారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారికి ఎస్పీ పలు సూచనలు చేశారు. గణేష్ మంటపాల నిర్వాహకులు ఆన్ లైన్ అనుమతి తప్పనిసరి అని అన్నారు. గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీస్ శాఖ వారు రూపొందించిన పోలీసు పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆన్ లైన్ ఇన్ ఫర్ మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కోసమేనని, ఆ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి అని పోలీస్ శాఖ ఆన్ లైన్ ద్వారా అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని ఆ తర్వాతనే వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు.గణేష్ మండపాల దగ్గర పూర్తి బాధ్యత మండప నిర్వహకులదేనని, రోడ్డుపైన ప్రజలకు ఇబ్బందులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని, దీపాలు పెట్టినచోట చుట్టూ ఇటుకలను ఉంచాలన్నారు. మంట పాల కు తీసుకునే విద్యుత్ కనెక్షన్ కు నాణ్యమైన వైర్లను వినియోగించాలని, ముఖ్యంగా గణేష్ మార్గ్ లో ఎలక్ట్రిసిటీ సేఫ్టీ ఉండాలన్నారు.ఇటీవలే విద్యుత్ వైర్ల కారణంగానే హైదరాబాద్ లో జరిగిన దుర్ఘటనను ఈ సందర్భంగా ఎస్పీ గుర్తు చేశారు. డీజేలు నిషేధం అమలు ఖచ్చితమని, ఉత్సవాలకు నాలుగు సౌండ్ బాక్స్ లు, రెండు బేస్ లు ఉపయోగించుకోవాలని, ప్రతి మండపం వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని, జిల్లా అధికారులు పోలీస్ సిబ్బంది తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 24 గంటలు ఒక వాలంటీర్ మండపం వద్ద ఉండే విధంగా చూసుకోవాలని ఆయన తెలిపారు. నిమజ్జన వేడుకలు రెండు రోజుల ముందే మద్యం దుకాణాలను మూసివేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలు గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. అంతకు ముందు సమావేశంలో



డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 1500 దాకా పెద్ద, చిన్న వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేస్తారని, గత ఏడాది మాదిరిగానే ఈ సారి రెండు పండగలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం ఆయా పట్టణాలు, గ్రామాల చెరువుల వద్దనే చేస్తారని చెప్పారు. ఉత్సవాలకు సంబంధించిన ఇదివరకే ఎస్పీ ఆధ్వర్యంలో శాంతి సమావేశాలు ఏర్పాటు చేసి ఉత్సవాల కమిటీ నిర్వాహకులకు నిబంధనలు, సలహాలు సూచనలు చేయడం జరిగిందన్నారు. కోస్గి లో శాంతి సమావేశం నిర్వహించాల్సి ఉందని చెప్పారు. నిమజ్జనం జరిగే పట్టణాలలో ఒక రోజు ముందే ప్రార్థన మందిరాలపై రంగులు పడకుండా షామీయనాలు, టెంట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. రెండు పండగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు, బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని డీఎస్పీ తెలిపారు. సమావేశంలో వి హెచ్ పి, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, గణేష్ మంటపాల నిర్వాహకులు మాట్లాడుతూ.. నిమజ్జన వేడుకలకు ముందే ఆయా ప్రాంతాలలో రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని, ఉత్సవాల మార్గంలో పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని, ఈ సారి 15 ఫీట్ల ఎత్తు వరకు గణేష్ విగ్రహాలు ఉండే అవకాశం ఉందని కిందికి ఉన్న విద్యుత్ వైర్లను ఇంకా కొంచెం ఎత్తులో ఏర్పాటు చేసి ఉత్సవాలకు ఆటంకం కలగకుండా చూడాలని, జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు వద్ద ఈ సారి విగ్రహాల నిమజ్జనానికి రెండు క్రేన్ లను అందుబాటులో ఉంచాలని, నారాయణ పేట, మక్తల్, కోస్గి పట్టణాలతో పాటు ఈ సారి ఊట్కూర్, మరికల్ మండల కేంద్రాలలోనూ చెరువుల క్రేన్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఏ ఈ ఎస్ నరసింహారెడ్డి, సీఐ లు శివశంకర్, రామ్ లాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, తహాసిల్దార్ అమరేంద్ర కృష్ణ, విహెచ్ పీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేఖ రాంబాబు,కన్న శివ కుమార్, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు భీమ్ చందర్ గౌడ్, మిర్చి వెంకటయ్య, ఊట్కూరు భాస్కర్, రఘువీర్ యాదవ్, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ వడ్ల శ్రావణ్,మక్తల్, మరికల్, ఉట్కూర్ మండలాల విహెచ్ పీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు..

**దేవరకద్ర ఆగస్టు 20 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల పరిధిలోని వెంకటాయపల్లి గ్రామంలోని ఊరగుట్టపై ఉన్న శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుండి శనివారం వరకు మూడు రోజులపాటు జరగనున్నాయి.ఈ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ చైర్మన్ నర్సింహా సాగర్ తెలియజేశారు.21న గురువారం రోజు శ్రీ రంగనాయక స్వామి వారి పల్లకి సేవ,22న శుక్రవారం ప్రవోత్సవం మరియు బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన స్వామి వారి రథోత్సవము 23 న అత్యంత వైభవంగా జరగనున్నాయి.





# మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలి



:జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.శ్రీను





నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు20: నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.శ్రీను సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని, సీఎం రేవంత్ రెడ్డి ఏ కార్యక్రమం జరిగినా డ్రగ్స్ నిషేధంపై గురించే మాట్లాడతారని ఆయన తెలిపారు. ప్రభుత్వం డ్రగ్స్ పై సీరియస్ గా ఉందని మన జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. హైదరాబాద్ నగరంలో పాఠశాలల విద్యార్థులకు చాక్లెట్ రూపంలో మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారని చెప్పారు. మన జిల్లాలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ,జూనియర్ జూనియర్ కళాశాలలోనే కాకుండా పాఠశాలలలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ .. ఇటీవలే మక్తల్, ఊట్కూర్ లో గంజాయి పట్టుకుని కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎక్సైజ్ ఏ ఈ ఎస్ నరసింహారెడ్డి మాట్లాడుతూ. .నారాయణపేట లో ఒక కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.గతంలో కృష్ణ మండలంలో గంజాయి సాగు చేసిన రైతు పై కేసు నమోదు చేయించి, ఆ పొలానికి వచ్చే రైతు భరోసా ను నిలిపి వేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ అదనపు కలెక్టర్ కు తెలిపారు.ఏ ఈ వో లు క్షేత్రస్థాయి పరిశీలన కు వెళ్ళి గంజాయి సాగు పై నిఘా పెట్టేలా ఆదేశించాలని అదనపు కలెక్టర్ డీ ఏ వో ను ఆదేశించారు.నష ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని ఆర్టీవో మేఘా గాంధీ తెలపగా..మాదకద్రవ్యాల రవాణా ను వాహనాల తనిఖీ చేసి అరికట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పోలీసులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో మాదక ద్రవ్యాల నిషేధాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో జరిగే ప్రతీ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల నిషేధ అంశాన్ని ఒక సబ్జెక్టు గా పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, సిఐలు శివశంకర్, రామ్ లాల్, ఎక్సైజ్ ఎస్.ఐ.శిరీషా, తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ



ప్రజలు సన్నబియాన్ని అమ్మవద్దు:పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు20:**నారాయణపేట జిల్లా మద్దూరు మండలం కేంద్రంలో తాహశీల్దార్ కార్యాలయం నందు వివిధ గ్రామాల లబ్దాలకు రేషన్ కార్డు పంపిణీ చేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యతరగతి కుటుంబాల కోసం ప్రత్యేకంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన కూడా పేదల కోసం రేషన్ కార్డులు ఇవ్వలేదు. వివిధ రకాల సమస్యలను లేవనెత్తి ప్రజలకు ఎన్నో రకాల ఇబ్బందులు కలిగించింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరచడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుంది.కావున సన్నబియ్యాన్ని ఎవరైనా అమ్మితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని రేషన్ కార్డులు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. అందరూ ఆరోగ్యంతో ఉండాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించింది.ఈ కార్యక్రమంలో భాగంగా మద్దూరు మండలానికి కొత్త రేషన్ కార్డులు 858 మంజూరు కాగా.2317 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులో నమోదు చేయడం జరిగిందనీ, మొత్తం 3175 మంది లబ్ధిదారులు లబ్ధి పొందారు.ఈ కార్యక్రమంలో కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు,పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, డీఎస్ఓ డిటి,తాసిల్దార్ మహేష్ గౌడ్,ఆర్ ఐ లు,డీలర్లు,అధికారులు ప్రజాప్రతినిధులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలి

-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 20 ప్రజా జ్యోతి** యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించి సేల్స్ రిజిస్టర్ నుపరిశీలించి రైతులు తమకున్న భూమి ప్రకారమే ఎరువులు వాడాలని,అధిక వాడకం వల్ల నేలా సాంద్రత దెబ్బతింటుందన్నారు.ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో ఏ ఏ ఎరువులు ఉన్నాయని తెలుసుకుని స్థాక్ రిజిస్టర్ ను పరిశీలించి, రోజు వారీగా ఎంత యూరియా విక్రయించారో రిజిస్టర్ లో తప్పనిసరిగా రాయాలని,గోదాంలో నిల్వ ఉంచిన యూరియా బస్తాలను పరిశీలించారు. పాస్ బుక్ లను చూసి రైతులకు యూరియా ఇవ్వాలని జిల్లాలో యూరియా కొరత లేదని, అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు.యూరియా పక్క దారి పట్టకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.యూరియా అమ్మకాలు జరిపే సమయంలో రైతులకు ఉన్న భూమిని బట్టి యూరియా అమ్మాలని యూరియా అమ్మిన వెంటనే ఈ పాస్ మెషిన్ లో అప్డేట్ చేయాలనీ, బిల్ బుక్స్, స్టాక్ రెజిస్టర్లను మైంటైన్ చేయాలని,యూరియా పంట సాగుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించకూడదని రైతులకు రాయితీతో కూడిన ఒక బస్తా రూ.265 అమ్మాలని అధికంగా యూరియా కొనుగోలు చేసే వారి వివరాలను పరిశీలించడం జరుగుతుందని అక్రమ రవాణాకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు,ధరల పట్టికను ప్రదర్శించాలని,వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, డివిజన్ అధికారి పూర్ణ చందర్ రెడ్డి, వ్యవసాయ తదితరులు ఉన్నారు.

## కృత్యాధార భోధనను ప్రోత్సాహిద్దాం

కాంప్లెక్స్ అధికారి గణేశ్ సింగ్



**(ప్రజా జ్యోతి) /ఆగస్టు/20/2025** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కున్సి యందు పర్యవేక్షణలో భాగంగా గుడెబల్లూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్ శివరాజ్ కలిసి 3వ తరగతి తెలుగు పాఠం బాలభీముడు భోధిస్తున్న అనిత భోధనను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా బోర్డు పై పదాలు రాసి విద్యార్థులతో చదివించి, అభినందించారు. అదేవిధంగా ఉపాధ్యాయులంతా కృత్యాధార భోధనను పాటించాలన్నారు. ప్రతి తరగతిలో తరగతి సామర్థ్యాలు తెలియజేసే చార్టు అతికించాలని పేర్కొన్నారు.

# ?విద్యార్థుల సామర్థ్యాలు అభివృద్ధికి దోహదపడాలి


?డిఇఒ ప్రవీణ్ కుమార్
?విజయవంతమైన బోధన అభ్యసన సామాగ్రి మేళ

?అడ్డాకుల. ఆగస్టు 20. (ప్రజా జ్యోతి )విద్యార్థుల సామర్థ్యాలు అభివృద్ధికి దోహదపడాలని మహబూబ్నగర్ డిఇఒ ప్రవీణ్ కుమార్ అన్నారు. అడ్డాకుల మండల కేంద్రంలో బుధవారం జరిగిన బోధనాభ్యసన సామాగ్రి మేళకు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో కనీస సామర్థ్యాలను సాధించి గుణాత్మక విద్యను అందించాలని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి సృజనాత్మకతను గుర్తించాలని, నేటి బాలలే రేపటి పౌరులని, వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలని అన్ని రంగాలలో రాణించేటట్లు కృషి చేయాలని కోరారు. డీఎల్ఎం మేళాలో విస్తృతంగా బోధనాప కారణాలను ప్రదర్శించిన ఉపాధ్యాయులను అభినందించారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంఓ) దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ తరపున అభినందనలు తెలుపుతున్నామని, ప్రాథమిక పాఠశాలలు బలోపేతం అయితేనే పై తరగతిలో విద్యార్థులు రాణించగలుగుతారని దీని కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ మేళాలు ఆ దిశగా ఉపయోగపడాలని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రతి పాఠశాలనుంచి తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం లో జిల్లాస్థాయికి 10, టి ఎల్ ఎం లు ఎంపిక చేయడం జరిగింది.లి ?తెలుగులో ఎంపీపీ ఎస్ అడ్డాకల్, ఎంపీపీ ఎస్ పొన్నకల్,ఎంపీ యుపిఎస్ గుడిబండ, ఇంగ్లీషులో యుపిఎస్




బలీదుపల్లి, ఎంపీపీ ఎస్ కన్మనూర్ ఎంపీపీఎస్ వర్నేపల్లి, గణితంలో ఎంపీపీ ఎస్ అడ్డాకల్ ఎంపీపీ ఎస్ పొన్నకల్, పరిసరాల విజ్ఞానంలో ఎంపీపీ ఎస్ కందూర్ (హెచ్ సీ), ఎంపీపీఎస్ శాఖాపూర్ పాఠశాలలు ఎంపికయ్యాయి. వీరికి మెమొంటో ప్రశంసా పత్రంతో డీఈవో అభినందించారు. జిల్లా స్థాయిలో జరిగే టిఎల్ఎం మేళకు ఈ పది పాఠశాలలు రావాలని దుంకుడు శ్రీనివాస్ గారు కోరారు. ? ఎంఈఓ వీ. కురుమూర్తి గారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో, నిబద్ధతతో పనిచేస్తున్నారని వారందరినీ పేరుపేరునా అభినందిస్తున్నామని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేఖర్,ఎం ఈ ఓ కురుమూర్తి, కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు జి.జ్యోతి, ప్రధాన ఉపాధ్యాయులు రామలింగం ప్రకాష్ , ఫయాజుద్దీన్ , స్ట్రాంగ్ టీచర్ దండు రాఘవ సి ఆర్ పి చెన్నయ్య, ఐఇఆర్పి కోఆర్డినేటర్ శివశంకర్ అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్, టిటియు జుర్రు నారాయణ, బి టి ఎఫ్ బాలశంకర్, పిఆర్టియు శ్రీధర్ గౌడ్, టి పి యు ఎస్ రమేష్ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు రాఘవ, లక్ష్మణ్ గౌడ్, రమేష్ గౌడ్, రాములు, నాగమద్దిలేటి, సంపత్, శివకుమార్, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొండారెడ్డి పల్లి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి



-నిర్లక్ష్యం వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
-నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలిజి
-ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కొనసాగాలిజి
-అభివృద్ధి పనులతో గ్రామ రూపురేఖలు మారాలి
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్: ఆగస్ట్ 20 ప్రజా జ్యోతి** కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.బుధవారం జిల్లా సమీకృత కార్యాలయంలో అదనపు కలెక్టర్ దేవసహాయంతో కలిసి సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని గ్రామ అభివృద్ధిలో నాణ్యతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రతి పని ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని, ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని పెండింగ్ పనులను వేగవంతంగా చేసి గడువులో పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు నిర్వహించబడాలని, గ్రామ ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అభివృద్ధి పనుల ద్వారా గ్రామ






రూపురేఖలు మారాలన్నదే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆదేశించారు.అభివృద్ధి పనులలో నాణ్యతకు ఎలాంటి తేడా ఉండకూడదని,ప్రతి పనిని ప్రామాణికంగా ఉండేలా చూడాలని,గ్రామాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా రహదారులు,నీటిపారుదల,విద్యుత్, ఆరోగ్యం,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,సోలార్ విద్యుత్, మిషన్ భగీరథ వంటి రంగాల్లో పురోగతి పనులు నాణ్యత ప్రమాణాలతో, వేగవంతంగా పూర్త చెయ్యాలని సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్ ఈఈ కె. విజయ్ కుమార్, డిఇఓ రమేష్ కుమార్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్, ఆర్ అండ్ బి, విద్యుత్ డిఈ, డైరీ, ఉపాధి కల్పన, వివిధ శాఖల అధికారులు, వంగూర్ ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందించాలి

:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్
ఏఎస్ఐ నుండి ఎస్సైగా ఆంజనేయులు పదోన్నతి




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు20:**ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలియజేశారు.కోస్గి పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న ఆంజనేయులు ఎస్సై గా పదోన్నతి పొందడం జరిగింది.బుధవారం రోజు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఆంజనేయులుకు ఎస్సై రెండు స్టార్ లను అలంకరించి అభినందనలు తెలియజేసారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా, నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఎస్సై గా పదోన్నతి పొందిన ఆంజనేయులుని కోస్గి పోలీస్ స్టేషన్ ఎస్సై 2 గా బదిలీ చేయడం జరిగింది.

## దేశానికి దిశా నిర్దేశం చూపిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ...

కల్వకుర్తి పట్టణం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్...
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకు ఘన నివాళి...



**కల్వకుర్తి ఆగస్టు 20(ప్రజా జ్యోతి):** దేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప నాయకుడు భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేశానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మల్లెపల్లి జగన్, మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు రేష్మబేగం, ఆర్యవైశ్య మహాసభ సంఘం పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్ నాయకులు చిన్న రాంరెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి, ముత్యాలు, పాండురంగారెడ్డి, బాలరాజు, జమ్ముల శ్రీకాంత్, సంతయాదవ్ నానియాదవ్, రెహానాబేగం, దున్న సురేష్, సుభాని, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో అగ్రగామిగా లయన్స్ క్లబ్

**లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరి రమేష్ బాబు**



**కల్వకుర్తి, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి(:** సమాజంలో సామాజిక సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అగ్రగామిగా కొనసాగుతున్నదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు అన్నారు. బుధవారం క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు 300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వందల కోట్ల రూపాయలు సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాత్ర గొప్పదన్నారు. ఎంతోమందికి కంటి చికిత్సలు నిర్వహించి ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని తెలిపారు. లైన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మరిన్ని సేవలందించాలని రమేష్ బాబు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుబచ్చు రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాలకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు అందిస్తున్నారు. సేవలకు ప్రత్యేకం లైన్స్ ఇంటర్నేషనల్ అన్నారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ సేవలతోనే సార్ధకత లభిస్తుందన్నారు. జూలూరు రమేష్ బాబు జన్మదిన సందర్భంగా పేదలకు భోజనం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్, పోలా రాజేందర్, అప్పయ్యపల్లి శ్రీనివాస్, జూలూరు సత్యం, జూలూరు ప్రకాష్, పాలకూర రవి గౌడ్, గణేష్ దార మౌని, శివ్వా జగదీశ్వర్ ,గోవిందు చంద్రయ్య, బాదం రాఘవేందర్,గుగ్గిలాషంకర్, జూలూరు సాయిబాబు, నారాయణ రాజు తదితరులతోపాటు పలువురు పాల్గొన్నారు.

# దేవరకద్ర యం ఈ ఓ కాంప్లెక్స్ హెచ్ యంల ఆకస్మిక తనిఖీ..





**దేవరకద్ర ఆగస్టు 20 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల విద్యాధికారి పి.బలరాం, పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల దేవరకద్ర స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం కె.నాగేంద్రమ్మ లు బుధవారం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల చౌదర్ పల్లి, ప్రాథమికోన్నత పాఠశాల హజిలాపూర్, లక్ష్మీ పల్లిలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా పాఠశాలలోని ఉపాధ్యాయుల బోధన తీరును, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి విద్యార్థికి ఖచ్చితంగా తెలుగు, ఆంగ్లం లలో చదవడం, రాయడం గణితం లో చతుర్విధ ప్రక్రియలు సాధించేందుకు మరింతగా కృషి చేయాలని కోరారు.అక్షయ పాత్ర ద్వారా అమలు జరుగుతున్న మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. అంతకు ముందు వారు వర్షాల కారణంగా పాఠశాల తరగతి గదుల స్థితి గతులను పరిశించారు. అవసరమైన చోట మరమ్మతులు చేయించాలని , వర్షాల నేపథ్యంలో పాఠశాల భవనాల స్థితి గతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ విషయంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంట్రీబ్యుటరీ పెన్షన్ స్కీమ్ రద్దుకై మద్దతు తెలుపుతూ



**(ప్రజా జ్యోతి) /ఆగస్టు/ 20/2025/** కృష్ణ మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయము ముందు మహాధర్నా పోస్టర్ విడుదల సెప్టెంబర్ 1వ తేదిన పీఆర్టియూ టియస్ సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నా పోస్టర్ ఆవిష్కరించిన...లి గౌరవ యంఆర్ఓ శ్రీనివాసులు మరియు వారి సిబ్బంది..లి గౌరవ యంపిడిఓ డి విజయలక్ష్మీ మరియు వారి సిబ్బంది..చిత్రంలో పీఆర్టియూ టియస్ కృష్ణ మండల అధ్యక్షులు దండు శేఖర్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్, ప్రదాన కార్యదర్శి యం ఆర్ అజయ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి విరుపాక్షప్ప, కార్యదర్శి ఖాశీం అలీ, సభ్యురాలు జ్యోతి తదితరులు, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

??పదవ తరగతి వార్షిక పరీక్షలలో నూరు శాతం ఫలితాలు సాధించాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

??నవాబ్ పేట మండల పి.హెచ్.సి, జడ్.పి.ఉన్నత పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్ ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** వర్షకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పి.హెచ్.సి.కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ నవా బ్ పేట్ మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్మన్ గండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పి. ఎం. ఏ.వై సర్వే ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పి.హెచ్ సి.లో నిన్న రాత్రి ప్రసవించిన మహిళ తో కలెక్టర్ మాట్లాడారు. పి.హెచ్.సి లో అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి లో ప్రసవాల గురించి, ఓపి గురించి, మందుల లభ్యత గురించి, సిబ్బంది గురించిన మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది తో మాట్లాడి తెలుసుకున్నారు. ఆసుపత్రినీ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు మండలంలో డెంగ్యూ కేసులు, సీజనల్ వ్యాధుల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ, సీజనల్ వ్యాధులు వర్షాకాలంలో ప్రబలే అవకాశం ఉందని, గ్రామాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో ఇక ఫీవర్ సర్వే కొనసాగించాలని ఆదేశించారు. నవాబ్ పేట్ మండల కేంద్రంలో నిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణమంతా తిరిగి పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో వర్షం నీరు నిలిచి ఉండడం గమనించి వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులను పాఠశాలలో బోధన, సబ్జెక్ట్ లలో ఏదైనా ఇబ్బంది ఉందా, సమస్యలు ఉన్నాయా? అడిగారు. పాఠ్యాంశాలలో ఎటువంటి సందేహాలు ఉన్నా సంబంధిత ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా చదివి వార్షిక పరీక్ష లలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. గత సంవత్సరం ఎస్.ఎస్.సి లో ఉత్తీర్ణత శాతం, విద్యార్థుల సంఖ్య గురించి అడిగారు. గత సంవత్సరం 86 శాతం ఉత్తీర్ణత సాధించారని, మొత్తం 123 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణ శాతం పెంచాలని, నూరు శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అదనపు టాయిలెట్ లు కావాలని హెడ్ మాస్టర్ కలెక్టర్ ను కోరారు. నవాబ్ పేట్ మండలంలో ఎన్మన్ గండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పి.ఎం.ఏ.వై సర్వే ఏ విధంగా చేస్తున్నారు ప్రత్యక్షంగా పరిశీలించారు. అప్ లో ఫోటో క్యాప్చరింగ్ చేయటం, ఫేస్ ఆథే టిఫికేషన్ లో చేయటం లో టెక్నికల్ ఇబ్బందులు గమనించారు. సర్వే గురించి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎం.పి.డి.ఓ జయరాం నాయక్, తహశీల్దార్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, మండల, గ్రామ అధికారులు ఉన్నారు

# అన్ని విభాగాలు కలిసి పనిచేస్తేనే భరోసా లక్ష్యాన్ని విజయవంతం చేస్తాం




భరోసా కన్వర్జెన్సీ సమావేశం
జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహణ కార్యక్రమం
లీగల్ సర్వీసెస్ అథారిటీ అధికారి ఇందిరా




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 20:** జిల్లా పోలీస్ ల ఆధ్వర్యంలో పోలీస్ కార్యాలయంలో బుధవారం నాడు కాన్ఫరెన్స్ హాల్ లో భరోసా కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ అధికారి ఇందిర హాజరై ఆమె మాట్లాడుతూ అందరితో సంభాషిస్తూ భరోసా సెంటర్ల ప్రాధాన్యత మహిళా బాలల రక్షణలో సమన్వయం అవసరాన్ని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న స్టేక్ హోల్డర్లు తమ తమ విధి విధానాలు అనుభవాలు సమస్యల పరిష్కార మార్గాలపై భరోసా సెంటర్లు మహిళలు.చిన్నారులు.వృద్ధులు వంటి బలహీన వర్గాల రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.సమాజంలో జరిగే హింసాత్మక ఘటనల నివారణ బాధితులకు న్యాయం అందించడంలో పోలీస్ శాఖ లీగల్ సర్వీసెస్ అథారిటీ మహిళా శిశు సంక్షేమ విభాగాలు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు.ప్రతి కేసు పరిష్కారంలో మానవతా దృక్పథం అత్యంత ముఖ్యమని బాధితులు భయపడకుండా ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పించాల్సిన అవసరముందని అన్నారు. చిన్నారులపై నేరాలు మహిళలపై వేధింపులు గృహ హింస వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు చట్టపరమైన సహాయం కౌన్సిలింగ్ పునరావాసం ఒకే వేదికపై అందించబడితే సమాజం మరింత బలపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో భాగంగా అన్ని విభాగాలు కలిసి పనిచేస్తే భరోసా లక్ష్యాలు విజయవంతమవుతాయని జిల్లా స్థాయిలో సమగ్ర రక్షణ వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ జరీనా. డీఎంహెచ్ ఓ కృష్ణ. అదనపు ఎస్పీ బి.ఎన్. రత్నం. ఉమెన్ సేఫ్టీ వింగ్ డి.ఎస్.పి శ్రీధర్ (భరోసా) డి.ఎస్.పి వెంకటేశ్వర్లు. డి సి ఆర్ బి డి.ఎస్.పి రమణా రెడ్డి. సిడబ్ల్యుసి నయీముద్దీన్. డి సి పి యు రాములు. ఫోక్సో కోర్టు పి పి జాన్. వుమెన్ సేఫ్టీ వింగ్ రేంజ్ మేనేజర్ జోసెఫ్ జిల్లా ఇన్స్పెక్టర్లు. సర్కిల్ ఇన్స్పెక్టర్లు. ఉమెన్ సివిల్ ఇన్స్పెక్టర్ ఉమెన్ ఎస్సైలు సుధా మాధురి సఖి సెంటర్ అడ్మిన్ సౌజన్య చైల్డ్ లైన్ సెంటర్ శివకుమార్. భరోసా ఇంచార్జ్ ఉమెన్ ఎస్సై సుజాత ఐటీ కోర్ టీం ఇన్‌ఛార్జ్ రాఘవేందర్ సహాయ భరోసా సిబ్బంది ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 22 న ప్రతి గ్రామ పంచాయతీ లో "పనుల జాతర 2025" లో భాగంగా కనీసం ఒక పని ప్రారంభించాలి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పనుల జాతర 2025 లో భాగంగా ఆగస్టు 22 న జిల్లాలో అన్ని గ్రామపంచాయతి లలో భారీ ఎత్తున పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభం, కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.పి.డి..ఓ లు, ఏం.పి.ఓ లు, ఏ. పి.ఎం.లు, ఏ.పి.ఓ.లు, మిషన్ భగీరథ,పంచాయతీ రాజ్ ఏ.ఈ.లు, పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి పనుల జాతర లో భాగంగా నిర్వహించాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మంత్రి, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులను ఆహ్వానించి వారి చేత గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభించడం, కొత్తగా గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించాలని కోరారు. మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాకలు, మేకల పాకలు, అజోల్ల, చెక్ డామ్స్, నాడెప్ కంపోస్ట్ పిట్, పౌల్ట్రీ షెడ్స్, వ్యక్తి గత ఇంకుడు గుంతల పనులు, పంచాయతీ రాజ్ శాఖ క్రింద గ్రామ పంచాయతీ, అంగన్ వాడి భవనములు, స్కూల్ టాయిలెట్స్, అంగన్ వాడిటాయిలెట్స్ పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ సోక్ పిట్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులుకు భూమి పూజ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ లో ఆగస్టు 22 న కనీసం ఒక పని భూమి పూజ చేయడం/ప్రారంభం చేయాలని ఆమె ఆదేశించారు. పనుల జాతర 2025 లో భాగంగా 3068 పనులకు గాను రూ.59.41 కోట్ల అంచనాలతో కొత్తగా పనులు భూమి పూజ చేసి ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పనుల జాతర 2024 లో భాగంగా 26 నవంబర్ 2024 రోజున జిల్లాలో అన్ని గ్రామపంచాయతిలలో భారీ ఎత్తున పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఇందులో మహిళ శక్తి ఉపాధి భరోసా క్రింద పశువుల పాకలు, అజోల్ల, నాడెప్ కాంపోస్ట్ పిట్, పౌల్ట్రీ షెడ్స్, ఎస్సీ ఎస్టీ భుమి అభివృద్ధి పనులు. పొలం బాటలు క్రింద పొలాలకు వెళ్ళే రహదారుల పనులు, జలనిధి (జల సందాయని జన భాఘిదారి) క్రింద చెక్ డామ్స్, ఊట కుంటలు, పారం పౌండ్స్, రూఫ్ టాప్ రేన్ వాటర్ హార్ వేస్టింగ్ పనులు, బోర్ వెల్ రీచార్జ్ పనులు, రూరల్ సాని టేషన్ క్రింద వ్యక్తి గత ఇంకుడు గుంతలు, సి.సి రోడ్లు, గ్రామ పంచాయతీ మరియు అంగన్ వాడి భవనముల పనులను భూమి పూజ చేసి ప్రారంభించి, 31 మార్చి 2025 లోపల 1943 పనులను పూర్తి చేసి, 40.62 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ పూర్తిచేసిన పనులను ఆగస్టు 22 న ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్.డి.ఓ నర్సింహులు, అదనపు పి.డి.లు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్ శిక్షణ తరగతులు ప్రారంభం



**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 20 ప్రజా జ్యోతి** నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో రెండవ విడత లైసెన్స్ సర్వేయర్ శిక్షణ తరగతులను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, అసిస్టెంట్ డైరెక్టర్ నాగేంద్రం ప్రారంభించారు.ఈ శిక్షణ 50 రోజుల పాటు కొనసాగుతుందని సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా శిక్షణకు హాజరు కావాలని డైరెక్టర్ నాగేంద్రం సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ల్యాండ్ సర్వే అధికారులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు



**నాగర్ కర్నూల్ ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలంలోని కొండనాగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు కార్యక్రమం ప్రిన్సిపాల్ పరంగి రవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ శ్రీనివాస్, సీఐ నాగరాజు, బాల్మూర్ ఎస్ఐ రాజేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో మాట్లాడిన డీఎస్పీ పల్లె శ్రీనివాస్ అధికారులు సైబర్ నేరాల పెరుగుతున్న ముప్పులను ప్రస్తావిస్తూ, ప్రతి పౌరుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై విలువైన సూచనలు అందించారు. ముఖ్యంగా విద్యార్థులు ఇంటర్నెట్‌ను జాగ్రత్తగా, బాధ్యతగా వాడుతూ ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా ఉండాలని సూచించారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, బల్మూర్ ఎస్ఐ రాజేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం...

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్ ప్రజాజ్యోతి ఆగస్టు 20** దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జయంతి సందర్భంగా రాజాపూర్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కులు కాపాడుదాం

కార్పోరేటీకరణ పేరుతో వారి జీవించే హక్కుకు భంగం కలిగిస్తున్న కగార్

హత్యాకాండ ఆపి శాంతి చర్చలు జరపాలి



**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 20:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ దేశంలో ప్రపంచంలో ఎక్కడైనా ఆదివాసులు జీవించే హక్కు పూర్తిగా ప్రమాదంలో పడింది ఆదివాసి హక్కులను కాపాడుకోవాలి తరతరాలుగా దట్టమైన అడవులలో కొండలలో జంతువులతో గడిపే ఆదివాసీల సాంస్కృతిక జీవన వ్యవస్థ వారసత్వం నేడు ధ్వంసం చేయబడుతుంది వారి స్వయం పాలన స్వయం నిర్ణయం హక్కు హరించడమే కాక సామ్రాజ్యవాద ముసుగులో జరిగే విధ్వంసకర అభివృద్ధిలో దుర్భరమైన జీవనాన్ని గడుపుతున్నారు.ఆదివాసీల జీవించే హక్కు నిరంతరంగా వేటాడబడుతున్నది రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కుగా ఉన్నటువంటి జీవించే హక్కుకు భంగం జరుగుతున్నది.ఆపరేషన్ కగార్ వల్ల పూర్తిగా అణిచివేతకు గురవుతున్నారు. చరిత్రలో ఆదివాసీల సాంప్రదాయక పోరాటాలను గుర్తించిన ఐక్యరాజ్యసమితి ఆదివాసీల వారసత్వ హక్కులు,అటవీ వనరులు హక్కులు, తదితర సమస్యలపై 1982 ఆగస్టు 9న జెనీవాలో 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూపు సమావేశం నిర్వహించింది అందులో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కమిటీ 1993 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రమంగా అధ్యయనం చేసి,1994 నుండి 2014 వరకు ఆదివాసీల అభివృద్ధి కాలంగా ప్రకటించింది ఆగస్టు 9నే ఆదివాసీ తెగల ప్రపంచ దినోత్సవం గా ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం 100 దేశాల్లో ఐదు వేల తెగలకు చెందిన 50 కోట్ల ఆదివాసీలు 6700 భాషలు మాట్లాడుతున్నారు ఇప్పుడున్న రోజుల్లో కేవలం కార్పొరేట్లకు ఖనిజ సంపదను అప్పజెప్పడం కోసం. మనదేశంలోని దండకారణ్యంలో 70 లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద ఉండడం ఆదివాసీల నేరం కాదు కదా దాన్ని వెలికి తీయాలంటే నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రత్యామ్నాయ విధానాలను ఆదివాసీలకు చేకూరుస్తూ ఆ వైపుగా ప్రభుత్వ విధానాలు కొనసాగాలి. ఆదివాసుల హక్కుల వారి సంక్షేమంకై పోరాటాలు మధ్యభాగంలో మావోయిస్టు ఆదివాసి పోరాటాలు బలంగా కొనసాగుతున్నాయి అనేక ఆపరేషన్ల తర్వాత నేడు 2024 నుండి ఆపరేషన్ కగారు పేరుతో పచ్చి హత్యాకాండను మోడీ షా ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి ఆపరేషన్ కగారులోని ప్రత్యేకత ఏ హక్కుల సంఘానికి కూడా బస్టర్ పర్యటించకుండా నిజాలు బయటికి రాకుండా అణిచివేతకు గురిచేసి నరసంహారాన్ని కొనసాగిస్తున్న స్థితి ఉన్నది ఇప్పటివరకు 57 ఎన్కౌంటర్లలో 600 మందికి పైగా మావోయిస్టులు ఆదివాసీలు హత్యాకాండ కొనసాగించింది,కానీ ఏ ఒక్క ఎన్కౌంటర్ అత్యాకాండపై ఏ దేశంలోని ఏ హక్కుల సంఘం సత్యశోధన చేయలేకపోయాయి. ఆదివాసీ ఉద్యమాలు తరతరాలుగా పైసా చట్టం 2006 అటవీ హక్కుల చట్టం 5వ ,6వ షెడ్యూల్డ్ మనిషివేతే తప్ప మరొకటి కాదని భావిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజాస్వామికంగా చట్టబద్ధంగా పాలన చేయాల్సిన అవసరం ఉంది కొన్ని పూర్తిగా అమలకు నోచుకోలేని స్థితి కల్పిస్తున్నాయి వాటి అమలు కోసం ఉద్యమిస్తే నక్సలైట్ గా నిర్బంధాలకు గురిచేస్తూ కాల్చి చంపి ఎన్ కౌంటర్ గా ప్రకటిస్తున్నారు.అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ద్వారా లభించిన సంపద పైన ఆదివాసులకు ఉండే వ్యక్తిగత సాముదాయక హక్కులను ఈ చట్టం గుర్తిస్తుందని పేర్కొన్నారు అడవులపై యాజమాన్యం ఆదివాసులకే అప్పగించడం నిజమైన ఆదివాసులు గుర్తింపు వారి హక్కులను పరిరక్షించడం వంటి బాధ్యతలను గ్రామ సభలకు ఈ చట్టం అప్పగించింది. ప్రజాస్వామ్యం రాజ్యాంగ విఫలతలో ప్రజా ఉద్యమాలు పుడతాయి రాజ్యాంగబద్ధంగా పరిష్కరించలేక వాటిని సాయిధంగా ప్రజాస్వామ్యంగా అణిచివేయాలని ప్రయత్నం చేసే క్రమంలోనే ప్రయత్నం చేసే క్రమంలోనే సాయుధ పోరాటాలు ఆవిర్భవించాయి. సాయుధ పోరాటం అనేది ప్రజలకు ఇష్టమైన విధానం కాదు,వారికి తెలుసు,అది ప్రాణాలతో కూడిన ఆచరణాన్ని అయినప్పటికీ ఉద్యమకారులు ఐదు దశాబ్దాలుగా సాయుధ పోరాట పంటలోని ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం దోపిడీ లేని సమాజాన్ని సాధించగలమని విశ్వాసంతో ఇప్పటికీ పదివేల ఎన్కౌంటర్ హత్యలతో తమ విలువైన ప్రాణాలను త్యాగం చేసిన చరిత్ర ఉంది.ఆనేపథ్యం నుంచే 2004 చర్చలు అవి విఫలమైన నేపథ్యం నుంచే ఆపరేషన్ గ్రీన్ హంట్ ఆపరేషన్ సమాధానం ఆపరేషన్ అనకొండ ఆపరేషన్ ప్రహార్ 2004 నుంచి ఆపరేషన్ పేరుతో విప్లవోద్యంపై హత్యాకాండ ఆదివాసీల అననం పోటీపడుతూ నడుస్తున్నాయి ఏ ప్రభుత్వం కూడా ఉద్యమాల మూలాల్లోకి ప్రజా సమస్యలు అడుగుల్లోకి వెళ్లకుండా నిర్బంధాలను అంచివేతను నమ్ముకుని పాలన సాగిస్తున్నాయి. అదేవిధంగా మారేడుమిల్లి ఎన్కౌంటర్ జరగడానికి ముందు వారం రోజులుగా వాళ్ళు ఉన్న స్థలాన్ని వాళ్ళని బందీలుగా చేసుకొని ప్రభుత్వం సరెండర్ ప్రక్రియ కోసం తీవ్రమైన ప్రయత్నాలు చేసింది వీళ్ళ ముగ్గురిని చంపకముందే అరుణ రవి కుటుంబ సభ్యులను కలిసి మీవాళ్లు ఎక్కడ ఉన్నారు మాకు తెలుసు మిమ్మల్ని తీసుకెళ్తాం వాళ్లని సరెండర్ చేయించాలని ఒత్తిడి తీసుకువచ్చారు కానీ మీ కుటుంబము సహకరించని నేపథ్యంలో నిర్దాక్షిణ్యంగా చంపేసి ఎన్కౌంటర్గా ప్రకటించడం జరిగింది,బూటకమని చెప్పడానికి ఇంతకన్నా సజీవ సాక్ష్యం మరొకటి లేదు నేడు జరుగుతున్న యుద్ధం ఆగడం లేదు పాలకుల యుద్ధనీతులు మార్పు లేదు ఒకవైపు మావోయిస్టు పార్టీ ఐదు నెలలుగా 10 ప్రకటనలతో శాంతి చర్చల కోసం మేధావులతో అఖిలభారతం స్థాయిలో రాష్ట్ర స్థాయిలో శాంతి కమిటీలను ఏర్పాటుచే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ చంపేస్తాం నిర్మూలిస్తాం అనే భావన తప్ప ప్రజాస్వామ్యంగా వ్యవహరించడం లేదు. 28 రకాల7లక్షల కోట్ల ఖనిజ సంపదను కార్పొరేట్లకు అందించడం కోసం ప్రజలపై చేస్తున్న కార్పొరేట్ యుద్ధమే కగారి యుద్ధం ఎక్కడ కార్పొరేట్ రాజ్యపాలన సాగుతుంది మావోయిస్టు రహిత భారతం నెలకొల్పుతామంటూ ఆపరేషన్ అగర్ పేరుతో ఆదివాసుల నరసింహారాన్ని తీవ్రస్థాయిలో కొనసాగిస్తున్నారు మనమందరం ప్రజాస్వామ్యం నిలవటం కోసం శాంతి చర్చలను కాల్ప విరమణ ప్రకటించడం కోసం ఒక ఉద్యమాన్ని అందుకే వరంగల్ లో జరిగే సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్.మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షులు.నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే,దాస్యం వినయ్, భాస్కర్,ఎమ్మెల్యే,జాన్ వెస్లీ సిపిఎం పార్టీ,కోణం సాంబశివరావు సిపిఐ ఎంఎల్ పార్టీ,ప్రొఫెసర్ హరగోపాల్,ప్రొఫెసర్ రెడ్డి నరసింహారెడ్డి. సోనీశ్వరి వేలాబాటియా మొదలైన వక్తలుపాల్గొంటున్నారు ఈ సభను విజయవంతం చేయాలని ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు విజ్ఞప్తి చేస్తున్నాం పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎండి సుభాన్,మహాదేవ్, చైతన్య రేవతి,తెలంగాణ ప్రజాఫంట్ రాష్ట్ర కన్వీనర్ శంకర ప్రభాకర్,పి నాగరాజు,తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్,డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్ కిరణ్,ప్రకాష్ ప్రభాకర్ శాస్త్రి,ప్రభుదాస్,కే ఎన్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు, రవికుమార్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హలీం పాషా,పివైఎల్ నాయకుడు బీరెల్లి దానయ్య,ఐఎఫ్ టియు నాయకుడు కార్తీక్,సిపిఐ ఎంఎల్ ఆంజనేయులు, జేఏసీ నాయకులు ఎం మధుసూదన్ బాబు, నాయకులు వాల్మీకి, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హుడి ఇంటికి సంక్షేమ పథకాలు చేరేలా కృషి...

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్. ప్రజా జ్యోతి ఆగస్టు 20** రాజాపూర్ మండలానికి 433 కొత్త రేషన్ కార్డులు,1667 పాత కార్డులకు ఆడిషన్స్ పూర్తి రూ. 30 లక్షలతో సిసి రోడ్డు అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన రాష్ట్రంలోనీ పేదల ఇళ్లల్లో ఆకలికేకలు లేకుండా చూడటమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి వెల్లడించారు.బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలోని జెకె ప్యాలెస్ లో నిర్వహించిన నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, మండల కేంద్రంలో రూ. 30 లక్షలతో వేస్తున్న సిసి రోడ్డు మరియు అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ప్రభుత్వానికి పేదల సంక్షేమమే ప్రథమ కర్తవ్యంమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రేషన్ కార్డు కేవలం ఒక పత్రం కాదు, ఇది ప్రతి పేద కుటుంబానికి భరోసా అని ప్రస్తావించారు. భవిష్యత్తుకు ఆర్థిక బలంతో పాటు, పేదల ఆకలి తీర్చడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో ఈ ప్రక్రియ కీలకమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాజాపూర్ మండలానికి 433 కొత్త రేషన్ కార్డులు,1667 పాత కార్డులకు ఆడిషన్స్ పూర్తయ్యాయని తెలిపారు. గతంలో అర్హులు ఎన్నో ఏళ్లు రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయని గుర్తు చేశారు. కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. మా పాలనలో ఎవరు ఆకలితో ఉండరని,ప్రతి అర్హుడికి సకాలంలో ప్రభుత్వం అందించే లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.ర

## గణేష్ మండపాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలిజి

జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్ కర్నూల్ (టౌన్): ఆగస్ట్ 20 ప్రజా జ్యోతి** వినాయక చవితి సందర్భంగా జిల్లాలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. వినాయక చవితి ఉత్సవాలను ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా చేసుకువాలని పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లను ఉపయోగించరాదని అన్నారు. దరఖాస్తు చేసేసమయం లో కమిటీ వివరాలు, మండపం వివరాలు, ఏర్పాటు చేసే ప్రదేశం, నిర్వాహకుల ఫోన్ నెంబర్లు, మొదలైన వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలి ఎస్పీ తెలిపారు.